ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 18.03.2024 సమయం: 1810 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రంలో 85 ఏళ్లకు పైబడ్డ వారు దివ్యాంగులతో పాటు ఈసారి ఇంటి నుంచే ఓటు వేసే సౌకర్యం కల్పించినట్లు రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి వికాస్ రాజ్ తెలిపారు.
2. ఎలక్టోరల్ బాండ్లకు సంబంధించిన మొత్తం సమాచారాన్ని ఈ నెల 21 సాయంత్రం 5 గంటల కల్లా వెల్లడించాలని సుప్రీంకోర్టు ఈరోజు ఎస్.బి.ఐ ను ఆదేశించింది.
3. దక్షిణాది రాష్ట్రాల్లో ఎన్.డి.ఏ పట్ల అత్యంత ఆదరణ, అభిమానం కనబడుతోందని ప్రధానమంత్రి నరేంద్రమోది అన్నారు.
4. తెలంగాణ గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందరరాజన్ తమ పదవికి రాజీనామా చేశారు. తన రాజీనామా పత్రాన్ని రాష్ట్రపతికి పంపారు.

ELECTIONS CEO

రాష్ట్రంలో 85 ఏళ్లకు పైబడ్డ వారు దివ్యాంగులతో పాటు ఈసారి ఇంటి నుంచే ఓటు వేసే సౌకర్యం కల్పించినట్లు రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి వికాస్ రాజ్ తెలిపారు. హైదరాబాద్ లో ఈ సాయంత్రం ఆయన మీడియాతో మాట్లాడుతూ... రానున్న లోక్ సభ ఎన్నికలకు ఏర్పాట్లు నిబద్ధత ప్రకారం జరుగుతున్నాయని తెలిపారు. 18 నుంచి 19 ఏళ్ల మధ్య వయసు గల 8 లక్షల 67 వేల మంది మొదటిసారిగా ఓటు వేయనున్నారని చెప్పారు. మొత్తం 3 కోట్ల 30 లక్షల మంది రాష్ట్రంలో ఓటు వేస్తారని వివరించారు. ఓటర్ కార్డులో తమ ఇంటి అడ్రస్ మార్పు కోసం లేదా మరేదైనా మార్పు కోసం వచ్చే నెల 15వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని సి.ఈ.ఓ సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా 19 వేల పోలింగ్ కేంద్రాలలో 2 లక్షలకు పైగా సిబ్బందిని మోహరిస్తున్నట్లు వికాస్ రాజ్ తెలిపారు.  145 పటాలాల కేంద్ర భద్రతా బలగాలు, రాష్ట్ర ప్రత్యేక పోలీసులను మోహరిస్తున్నట్లు వివరించారు. సరైన పత్రాలు లేకుండా 50 వేల రూపాయల నగదు కంటే ఎక్కువ తమ వెంట తీసుకవెళ్ళవద్దని సి.ఈ.ఓ పౌరులకు సూచించారు.

MSM/MSL

SC-SBI BOND

ఎలక్టోరల్ బాండ్లకు సంబంధించిన మొత్తం సమాచారాన్ని వెల్లడించాలని సుప్రీంకోర్టు ఈరోజు భారతీయ స్టేట్ బ్యాంకు – ఎస్.బి.ఐ ను ఆదేశించింది. ఇందువల్ల బాండ్ల కొనుగోలుదారు, రాజకీయ పార్టీల  మధ్య గల సంబంధం మొత్తం బయటపడుతుంది. ఈ నెల 21లోగా ఈ వివరాలు వెల్లడించాలని ప్రధాన న్యాయమూర్తి డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల ధర్మాసనం ఆదేశించింది. తాము ఎలక్టోరల్ బాండ్లకు సంబంధించిన సంపూర్ణ సమాచారాన్ని వెల్లడించామని పేర్కొంటూ ఎస్.బి.ఐ చైర్మన్ మార్చి 21 సాయంత్రం 5 గంటలలోగా అఫిడవిట్ దాఖలు చేయవలసి వుంటుంది.

PM- JAGTIAL

దక్షిణాది రాష్ట్రాల్లో ఎన్.డి.ఏ.కు అత్యంత ఆదరణ అభిమానం కనబడుతోందని ప్రధానమంత్రి, బిజెపి సీనియర్ నేత నరేంద్రమోది అన్నారు. జగిత్యాలలో ఈ ఉదయం ఆయన ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ... తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడానికి బిజెపి కట్టుబడి ఉందని అన్నారు. ఈ బహిరంగ సభలో చూపిన ఆదరణ, ప్రేమ ఇందుకు సాక్ష్యమని అన్నారు. శక్తిని కాంగ్రెస్ నేత అవమానిస్తూ రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను విమర్శిస్తూ నరేంద్రమోది... చంద్రమండలంపై చంద్రయాన్ -3 ల్యాండర్ విక్రమ్ దిగిన చోటును శివశక్తి పాయింట్ గా నామకరణం చేసినట్టు చెప్పారు. ఇండియా కూటమి తెలంగాణ ప్రజలను అవమానిస్తోందని అన్నారు. 2జి కుంభకోణం, నేషనల్ హెరాల్డ్, బోఫోర్ట్స్, పశుగ్రాసం వంటి కుంభకోణాలతో కుటుంబ పాలన పార్టీలు అవినీతి పార్టీలుగా మారాయని విమర్శించారు.

NSD

RYTHU NESTHAM

రైతు సమస్యలను పరిష్కరించేందకు, వారికి వ్యవసాయ విజ్ఞానం అందించేందుకు ఉద్దేశించిన రైతు నేస్తం కార్యక్రమం రేపు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభమవుతుంది. 110 రైతు వేదికలలో వీడియో కాన్ఫరెన్స్ సదుపాయాలను ఏర్పాటు చేశారు. వీటి ద్వారా రైతులు తమ వ్యవసాయ సమస్యలకు శాస్త్రవేత్తల నుంచి సలహాలు, సూచనలు పొందుతారు. రేపు జగిత్యాలలోని పొలాస ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా కేంద్రంలో శాస్త్రవేత్త డాక్టర్ బి.శ్రీనివాస్ వరి సాగు ఆధునిక పద్ధతుల గురించి రైతులకు సలహాలు, సూచనలు ఇస్తారు.

PN

జీవన్ రెడ్డి

తెలంగాణ శాసనసభ ఎన్నికల ఫలితాలే దేశంలో పునరావృతం అవుతాయని MLC జీవన్ రెడ్డి అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్, డీసీసీ అధ్యక్షుడు అడ్లురీ లక్ష్మణ్ కుమార్ తదితరులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నరేంద్రమోది - ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసి, అమ్మకానికి పెట్టారని ఆరోపించారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ప్రజలను మభ్య పెట్టారని జీవన్ రెడ్డి విమర్శించారు.

పిటిసి జగిత్యాల

వరంగల్

త్వరలో జరగనున్న లోక్సభ ఎన్నికలకు వరంగల్ లోక్సభ పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లో ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మేరకు ఈరోజు వరంగల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వరంగల్-15 ఎస్సి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిశోర్ ఝా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రాలతో కలసి జిల్లాల ఎన్నికల నోడల్ అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు.

పిటిసి వరంగల్

జనగాం

ఎన్నికల నిర్వహణను బాధ్యతతో సమర్ధవంతంగా చేపట్టాలని జనగాం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. ఈరోజు జనగామ జిల్లాల ఎన్నికల రెవెన్యూ, పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించగా ఘన్పూర్(స్టేషన్), పాలకుర్తి అసెంబ్లీ సెగ్మెంట్ లకు సంబంధించి ఆర్వో పరిధిలో చేపడుతున్న ఎన్నికల నిర్వహణ తీరును ఆయన వివరించారు.

పిటిసి జనగామ

SSC

రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు ఈ ఉదయం ప్రారంభమయ్యాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఈ పరీక్షలకు 2 వేల 6 వందల 76 కేంద్రాలను ఏర్పాటు చేశారు. తొలి రోజు ఫస్ట్ ల్యాంగ్వేజ్ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలకు వరకు పరీక్ష జరిగింది. విద్యార్థుల సౌకర్యార్థం ఒక నిమిషం నిబంధనను అధికారులు రద్దు చేశారు. పరీక్ష మొదలైన ఐదు నిమిషాల తర్వాత అంటే 9 గంటల 35 నిమిషాల వరకు పరీక్ష కేంద్రానికి చేరుకున్న విద్యార్థులను అనుమతించారు. ఈ పరీక్షలు ఏప్రిల్ 2వ తేదీ వరకు జరుగుతాయి. పరీక్షల విధుల్లో 2 వేల 676 చీఫ్ సూపరింటెండెంట్లు, 2 వేల 676 మంది డిపార్ట్ మెంటల్ అధికారులు, 30 వేల మంది ఇన్విజిలేటర్లను విధుల్లో నియమించినట్లు ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ ఏ.కృష్ణారావు తెలిపారు.

MIDDAY

జనగామ - పదవ తరగతి పరీక్షలు

జనగామ జిల్లాలో ఈరోజు ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. జిల్లా వ్యాప్తంగా మొత్తం 6 వేల 698 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 11 మంది గైర్హాజరైనట్లు జిల్లా విద్యాశాఖ అధికారి కే.రాము తెలిపారు.

పిటిసి జనగామ

GOVERNOR

తెలంగాణ గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందరరాజన్ తమ పదవికి రాజీనామా చేశారు. పుదుచ్చేరి లెఫ్టినెంటు గవర్నర్ గా కూడా బాధ్యతలు నిర్వహిస్తున్న తమిళిసై సౌందర్ రాజన్ ఆ పదవికి కూడా రాజీనామా సమర్పించినట్లు రాజ భవన్ ఒక ప్రకటనలో తెలిపారు. అయితే తమిళిసై రాజీనామా పత్రాన్ని రాష్ట్రపతి ఇంకా ఆమోదించాల్సి ఉంది. 62 ఏళ్ల డాక్టర్ తమిళిసై ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం రెండవ గవర్నర్ గాను, మొదటి మహిళా గవర్నర్ గా రికార్డుల్లోకి ఎక్కారు.

MIDDAY

RAIN ALERT

రాష్ట్రంలో రానున్న నాలుగు రోజులపాటు హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చెల్ జిల్లాలతో పాటు ఉత్తర, దక్షిణ తెలంగాణ జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. కొన్నిచోట్ల వడగళ్ల వాన కురుస్తుందని హెచ్చరించింది. కరీంనగర్, నల్లగొండ, వికారాబాద్ తదితర జిల్లాలలో కూడా ఒక మోస్తరు వర్షాలు కురియవచ్చు. రాష్ట్రంలో ఈరోజు ఆకాశం మబ్బుగా వుండి, ఒక మోస్తరు వర్షం కురియవచ్చునని సూచించింది.

PN

DEMAND

ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు శాసన సభాపతి గడ్డం ప్రసాద్‌కు ఫిర్యాదు చేశారు. పార్టీ ఫిరాయించిన దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేయాలని కౌశిక్ రెడ్డి, కె.వెంకటేశ్, ముఠా గోపాల్, తదితరులతో కూడిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేల బృందం హైదరాబాద్ హైదర్‌గూడలోని స్పీకర్ నివాసానికి వెళ్లి ఫిర్యాదు పత్రం సమర్పించారు.

DESK

**GOVERNOR:** Governor Dr. Tamilisai Soundararajan has tendered her resignation to the post and sent the letter to the President Droupadi Murmu today. Sources said that she is likely to contest Lok Sabha polls either from Tamil Nadu or Puducherry. A press communique from Raj Bhavan said Governor of Telangana and Lieutenant Governor of Puducherry Dr. Smt.Tamilisai Soundararajan has tendered her resignation with immediate effect. The resignation has been submitted to the President. Sources, said Dr. Tamilisai gave a send off to the Prime Minister, who is scheduled to address an election rally in Jagtial, at the Raj Bhavan only and did not go to the Begumpet Airport. Sixty-two year old Dr. Tamilisai became the second Governor of new state of Telangana and the first woman Governor of Telangana. ---MIDDAY/10

**PM – JAGTIAL:** Prime Minister and senior BJP leader Narendra Modi said that there is exceptional fervour in favour of the NDA in southern states. Addressing an election rally at Jagtial District today, Modi said, BJP stands committed to fulfil aspirations of people of Telangana. He said a record affection at the rally is a clear indication of which way the wind is blowing. Prime Minister criticised Congress leader Rahul Gandhi for his remarks insulting Shakti and said the spot on the Moon where Chandrayaan-3's lander Vikram touched down has been named as 'Shiv Shakti Point.' Modi accused INDI Alliance of insulting the people of